మహిళలకు సోలార్ ప్లాంట్‌కు సంబంధించిన చెక్కును అందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ సి పవార్ తదితరులు

సంక్రాంతికి కొత్త పథకాలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, డిసెంబర్ 20 : సంక్రాంతికి రాష్ట్రంలో పలు పథకాలు అమలు చేయనున్నట్లు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్రతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

మహిళలకు సోలార్ ప్లాంట్లు

కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన 50 మంది మహిళలకు సోలార్ ప్లాంట్లు ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. మొత్తం రూ.50లక్షలతో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి ఆ మహిళలు కనీసం నెలకు రూ.3వేల నుంచి 4వేలు సంపాదించుకునే అవకాశం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

ఉదయ సముద్రం కాల్వ పనులు పూర్తి చేయాలి

ఉదయసముద్రం ఎత్తిపోతల పథకం కాల్వను మార్చిలోపు పూర్తి చేసి చెరువులన్నింటినీ నింపడంతో పాటు పాటు 50వేల ఎకరాలకు సాగు నీరు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఐబీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఐబీ అధికారులతో ఎత్తిపోతల కాల్వలపై సమీక్ష నిర్వహించారు.

నల్లగొండ రూరల్ : ఎన్జీ కళాశాల మైదానంలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న ఎన్‌పీఎల్ క్రికెట్ మ్యాచ్ ముగింపు సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రన్నర్స్, విన్నర్స్‌కు ట్రోఫీలు అందించారు. అదే విధంగా ప్రతీక్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్జీ కళాశాల మైదానంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 200 మంది రక్తం ఇచ్చారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఏసీ జె.శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రేవ్ కేసుల్లో విచారణ పూర్తి చేయాలి : ఎస్పీ

సమావేశంలో మాట్లాడుతున్న శరత్ చంద్ర పవార్

నీలగిరి, డిసెంబర్ 20 : పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులతో పాటు పోక్సో కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని ఎస్పీ శరత్ సీ పవార్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం పోలీసులతో నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసు విచారణ సమయంలో నాణ్యమైన సాక్ష్యాలతో పాటు వివరాలను పారదర్శకంగా సేకరించాలని సూచించారు. కేసు నమోదు నుంచి చార్జిషీట్ వరకు ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఫైనల్ చేయాలన్నారు. కేసుల పరిష్కారం, శిక్ష వేయించడంలో అవసరమైతే న్యాయమూర్తుల సలహాలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను పరిష్కరిస్తూ కేసుల సంఖ్యను తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జాతీయ, రాష్ట్రీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్ పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్‌లోడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడిపే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫంక్షన్ వర్టికల్స్‌ను పటిష్టంగా అమలు కేస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. చోరీల నివారణకు పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు శివరాంరెడ్డి, రాజశేఖర్ రాజు, గిరిబాబు సీఐలు, ఎస్ఐ ఉన్నారు.

ప్రకటన

నా క్లయింట్ మహమ్మద్ మిస్కీన్ తండ్రి జనిమియా, నివాసం ఇంటి నం. నల్లగొండ టౌన్ & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా విక్రయ దస్తావేజు నం.3754/2016, SRO-Nalgonda, ద్వారా కొనుగోలు చేసినాను. దానియొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నం.2083/2014, SRO-Nalgonda, అక్కావెలమ నుండి ప్రకాశంబజారుకు జిరాక్స్ కొరకు వెలుచుండగా పోయినవి ఇట్టి విషయమై నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోద చేసినారు సదరు ఆస్తి యొక్క వివరములు ఖాళీ స్థలం యొక్క ఇంటి నం.4-5-39 భాగము, 200.00 చదరపు గజాలు 167.22 చదరపు మీటర్లు వార్డ్ నం.4 బ్లాక్ నం.5, హసీనా బజార్, నల్లగొండ టౌన్ & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం: 30.00 వెడల్పు రోడ్డు, దక్షిణం: హీర్లాక్ ఏరియా, తూర్పు:3.00 వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నం.4-5-39 భాగము కొనుగోలు చేసినటిది. ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంతరమునచో తగిన ఆదారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
నల్లగొండ సెల్: 9440422393
తేది:20-12-2024

మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్, రైతులు

ప్రభుత్వ భూమి కబ్జా

- ఫిర్యాదు చేసినా పట్టించుకోని తాసీల్దార్
- శివనేనిగూడెం మాజీ సర్పంచ్ దేవేందర్

రవీంద్రభారతి, డిసెంబర్ 20 : నల్లగొండ జిల్లా చిట్యాల మండలం శివనేనిగూడం(చిట్యాల మున్సిపాలిటీ పరిధి)లోని సర్వే నంబర్ 34లో గల 18.12 ఎకరాల ప్రభుత్వ భూమి (గుట్టలు) శివనేనిగూడం గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు కబ్జా చేసినట్లు మాజీ సర్పంచ్ దేవనక దేవేందర్ అన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ ప్రాంతంలో ఉన్న గుట్టలను మిషన్లతో ధ్వంసం చేసి రూ. కోట్ల విలువ చేసి మట్టిని విక్రయిన్నా స్థానిక తాసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్ కబ్జాదారులతో కుమ్మక్కై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గుట్ట చుట్టుపక్కల వ్యవసాయం చేసుకుంటున్న రైతులను పొలాల్లోకి వెళ్లనివ్వకుండా చేస్తున్నారని విమర్శించారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తాసీల్దార్‌కు ఇనతి పత్రం ఇవ్వబోతే తీసుకోలేదని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారులు, తాసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్‌పై చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

NAME CHANGE

I MITTAPALLY YEDUKONDALU, S/o. BUCHAIAH, (Old Name) R/o. H.No.3-4, Tirumalagiri (V), Tirumalagiri (Sagar) Mandal, Nalgonda Dist. Telangana State, Declare that I changed my name from MITTPALLY YEDUKONDALU (Old Name) to MITTAPALLY KONDAL (New Name).

NLG-

NAME CHANGE

I MITTAPALLY RAMANAMMA, W/o. KONDAL, (Old Name) R/o. H.No.3-4, Tirumalagiri (V), Tirumalagiri (Sagar) Mandal, Nalgonda Dist. Telangana State Declare that I changed my name from MITTPALLY RAMANAMMA to MITTAPALLY RAMANA (New Name).

NLG-

ఉద్యోగ అవకాశం

★ మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగంలో పనిచేయుటకు MBA పూర్తి చేసిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర : 9396610312

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
(గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | యాదగిరిగుట్ట : 9182777638


దేవరకొండలో ముందస్తుగా అరెస్టు అయిన ఆటో యూనియన్ నాయకులు

త్రిపురారంలో ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

పైలాన్‌కాలనీలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటో యూనియన్ నాయకులు

ఆటో కార్మికుల మెడకు ఉరితాడు

- ఆటో యూనియన్ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి మహ్మద్ నాజర్ అలీ
- జిల్లాలలో ఆటో కార్మికుల ముందస్తు అరెస్టులు

మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 20 : ఆటో డ్రైవర్‌ల సమస్యల పరిష్కారానికై అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న పట్టణ ఆటోడ్రైవర్లు, ఓనర్లను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్ట్‌లపై ఆటో యూనియన్ రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి మహ్మద్ నాజర్ అలీ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేసి ఆటో కార్మికుల మెడకు ఉరితాడు బిగించిందన్నారు. రోజుకు 800 నుంచి రూ.వెయ్యి సంపాదించే ఆటో కార్మికులు, నేడు రూ.200 కూడా వచ్చే పరిస్థితి లేదని మండి పడ్డారు. దీంతో చేసేది లేక ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి రూ.15వేల భృతి ఇవ్వాలని, ఎలక్ట్రిక్ ఆటోలను ప్రభుత్వమే ఇవ్వాలని, 50 ఏండ్లు దాటిన వారికి పింఛన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.

ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు

నీలగిరి : నల్లగొండ పట్టణంలోని ఆటో సంఘం నాయకులు, సుమారు 200 మంది ఆటో డ్రైవర్లను నల్లగొండ వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కలగోని యాదగిరి, నాయకులు వెంకటేశ్, బక్కయ్య, గోపి, చంటి, శంకర్, గుంత వెంకటేశ్, బాబా, సతీశ్, శంకర్, రవీందర్ తదితరులున్నారు.

త్రిపురారం : మండల ఆటో డ్రైవర్లను పోలీసులు ఉదయం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో బీఆర్‌టీయూ ఆటో యూనియన్ నాయకులు వంగూరి శ్రీనివాస్, గోవింద్, సైదులు, రేవూరి వెంకటేశ్వర్లు, సయ్యద్ ఉన్నారు.

చందంపేట(దేవరకొండ) : అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి హాజరు కాకుండా శుక్రవారం చందంపేట మండలంలోని పలువురు ఆటో డ్రైవర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో యూనియన్ అధ్యక్షుడు ఎండీ.జానిబాబా, నగేశ్, సుదర్శన్, అఖిల్, గౌస్‌బాబా, గోపి, శ్రీను తదితరులున్నారు.

నందికొండ : మండల ఆటో యూనియన్ నాయకులను ముందస్తుగానే అరెస్ట్ చేసి పైలాన్‌కాలనీలోని విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. 5వ వార్డు కౌన్సిలర్ రమేశ్‌జీ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌నాయక్, సత్యనారాయణ, రామస్వామి, శ్రీను మద్దతు తెలపారు. కార్యక్రమంలో నజీర్, శ్రీను, మన్సూర్, అంజి, శ్రీను, వెంకటేశ్వర్లు, అంజి, మంతనాయక్, బద్రి, విజయ్, కిశోర్, సలీం పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ నాయకుడు జిట్ట నగేశ్, కుక్కల ముత్యాలు, బరాల వెంకన్న, హరి, చేగూరి మహేశ్, ఎల్లయ్య, జిట్ట మహేశ్, భిక్షం పోలీసులు అరెస్టు చేశారు.

సీపీఐ నాయకుల అరెస్టు

చిట్యాల : అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగస్వాములవుతారని సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. పట్టణ కార్యదర్శి షరీఫ్, గుండాల సత్తయ్య, బొల్గూరి లింగయ్య, కడకంచి రామలింగయ్య ఉన్నారు.

చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ గిరిబాబు

- బైక్ చోరీలకు పాల్పడుతున్న దొంగల ముఠా అరెస్టు
- 17 బైకులు స్వాధీనం

దొంగల ముఠా వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ గిరిబాబు

కొండమల్లేపల్లి, డిసెంబర్ : చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ డీఎస్పీ గిరిబాబు అన్నారు. బైక్‌ల చోరీకి పాల్పడుతున్న నలుగురు యువకులను కొండమల్లేపల్లి పోలీసులు శుక్రవారం మండల కేంద్రంలో అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకరులు సమావేశం నిర్వహించి వివరాలను డీఎస్పీ వెల్లడించారు. చింతపల్లి మండలానికి చెందిన భక్తోజు శివ, ఏరుకొండ గౌతమ్, వరికుప్పల ఆశోక్, సురకారపు శివ అనే నలుగురు యువకులు జల్సాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలని ముఠాగా ఏర్పడ్డారు. బైక్‌లు చోరీ చేసి తక్కువ ధరకు విక్రయించి జల్సాలు చేస్తుంటారు. ఇటీవల డివిజన్ పరిధిలో బైక్ దొంగల బెడద తీవ్రం కావడంతో ఎస్పీ అదేశాల మేరకు ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శుక్రవారం టీమ్ తనిఖీలు చేస్తున్న క్రమంలో ఈ దొంగల ముఠా పట్టుబడింది. అదుపులోకి తీసుకుని విచారించగా కొండమల్లేపల్లి, దేవరకొండ, చింతపల్లి, మాడ్గులపల్లి, యాచారం మండలాల్లో సుమారు 17 బైకులను చోరీ చేసినట్లు ఒప్పుకున్నారు. వారి నుంచి సుమారు రూ. 10 లక్షల విలువ చేసే 17 బైకులు స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ చేయనున్నట్లు డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ ధనుంజయగౌడ్, కొండమల్లేపల్లి, గుడిపల్లి ఎస్ఐలు రామ్మూర్తి, నర్సంహులుతో పాటు ఐడీ పార్టీ సిబ్బంది హేమానాయక్, భాస్కర్, వెంకటేశ్. శేఖర్‌రెడ్డి, హోంగార్డులు లక్ష్మయ్య, రమేశ్‌ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను అందించారు.

సిబ్బంది సమయ పాలన పాటించాలి : డీఎంహెచ్‌ఓ

రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

చిట్యాల, డిసెంబర్ 20 : వైద్య సిబ్బంది సమయ పాలన పాటించి, సకాలంలో ప్రజలకు వైద్య సేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వెలిమినేడు పీహెచ్‌సీని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా రికార్డులు, దవాఖానలో రక్త పరీక్షల విధానం, డెలివరీ రూమ్, వార్డులను పరిశీలించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్, వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, సూపర్‌వైజర్ లక్ష్మి, ఫార్మాసిస్టు వరలక్ష్మి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న వివేకానంద కాలనీ వాసులు

మిర్యాలగూడ, డిసెంబర్ 20 : పట్టణంలోని వివేకానంద కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ అద్దంకి- నార్కట్‌పల్లి రహదారి నుంచి కాలనీకి వెళ్లే రోడ్డు ఆక్రమణకు గురైందని, ఈ రోడ్డు పక్క నుంచి వెళ్తున్న ఎన్ఎస్పీ కాల్వ నీళ్లు రోడ్డు మీదకు వచ్చి రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. అధికారులు వెంటనే కాల్వను పునరుద్ధరించాలని, సీసీ రోడ్డు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాగునాయక్, కృష్ణ, సైదిరెడ్డి పాల్గొన్నారు.

అడవిదేవులపల్లికి బస్సులు నడుపాలని వినతి

అడవిదేవులపల్లి, డిసెంబర్ 20 : అడవిదేవులపల్లి గ్రామానికి సరిపడా బస్సులు నడిపి గ్రామస్తుల ఇబ్బందులను తొలగించాలని పలువురు గ్రామస్తులు శుక్రవారం మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ గంగుల రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పడక ముందు 4 బస్సులు నడిచేవని, ఇప్పుడు కేవలం ఒక్క బస్సు మాత్రమే నడుస్తోందని దీంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సులను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సైదయ్య, రామాంజి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ/మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 20 : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. మండలంలోని ఆలగడప గ్రామ శివారులో గల సర్వే నం.833లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆక్రమణకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సర్వే నంబర్‌లో ఎకరం భూమిలో కేజీబీవీ భవన నిర్మాణం జరిగిందని, మరో ఎకరంలో కళాశాలను నిర్మించేందుకు ఖాళీగా ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ అవసరాలకు ఉంచిన భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయ వెంట తాసీల్దార్ హరిబాబు, ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

అక్రమ నిర్మాణాలు చేస్తే క్రిమినల్ కేసు : తాసీల్దార్

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 20 : ప్రభుత్వ భూములను ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసీల్దార్ హరిబాబు, టూటౌన్ ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల పరిధిలో గల ప్రభుత్వ భూములు ప్రజల ఉమ్మడి అవసరాల కోసం ఉపయోగపడాలి కానీ, వ్యక్తిగత అవసరాలకు కాదని స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు

పనుల పురోగతిని పరిశీలిస్తున్న ప్రజారోగ్య శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ/మిర్యాలగూడటౌన్, డిసెంబర్ 20 : పట్టణంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైపులు లింకేజీ పనులను వేగవంతం చేయాలని ప్రజారోగ్యశాఖ ఎస్ఈ కందుకూరు వెంకటేశ్వర్లు ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని ఆయా ప్రాంతాల్లో ఆయన పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. కోదాడ- జడ్చర్ల ప్రధాన రహదారిపై తారు రోడ్డు వేసి మ్యాన్ హోల్స్‌ను మూసివేయగా.. వాటిని వెలికి తీసి మూతలు ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ప్రజారోగ్య శాఖ ఈఈ సత్యనారాయణ, డీఈలు వెంకన్న, మనోహర్, ఏఈ సాయితేజ ఉన్నారు.

జిల్లాకు సెరీకల్చర్ రిసోర్స్ సెంటర్ కేటాయింపు

పుండరీకానికి సెరికల్చర్ రిసోర్స్ సెంటర్‌కు సంబంధించిన ఒప్పంద పత్రాలను అందిస్తున్న కేంద్ర ప్రతినిధులు

నల్లగొండ, డిసెంబర్ 20 : క్షేత్రస్థాయిలో సెరీకల్చర్ రైతులకు ఉచితంగా ఆ రంగంలో శిక్షణ ఇవ్వడంతో పాటు అవగాహన కల్పించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ సిల్క్ బోర్డు ద్వారా సెరీకల్చర్ రిసోర్స్ సెంటర్‌ను జిల్లాకు కేటాయించింది. దేశంలో రాష్ట్రానికి రెండు రిసోర్స్ సెంటర్లు కేటాయించగా రంగారెడ్డితో పాటు నల్లగొండకు ఒకటి దక్కింది. సెరీకల్చర్ సెంటర్ కోసం కొంతకాలంగా జిల్లాకు చెందిన అభ్యుదయ రైతు పుండరీకం వినతి మేరకు అంగీకరించిన కేంద్రం శుక్రవారం కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన సమావేశంలో సీఎస్‌బీ సభ్యులు శివకుమార్, సీఎస్ఆర్టీఐ డైరెక్టర్ గాంధీదాస్‌తో ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి ఇచ్చినట్లు పుండరీకం తెలిపారు. ఇది జిల్లాలోని కనగల్‌లో ఏర్పాటు చేసి మూడేండ్ల పాటు రైతులకు సెరీకల్చర్‌లో ఉచితంగా శిక్షణ ఇచ్చి పంట సాగుపై అవగాహన కల్పిస్తామని పుండరీకం తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ సెంటర్ కేటాయింపునకు కృషి చేసిన తెలంగాణ హార్టికల్చర్ అండ్ సెరీకల్చర్ డైరెక్టర్ యాస్మిన్ భాష, సంయుక్త డైరెక్టర్ లత, ఉప డైరెక్టర్ ముత్యాలు, సహాయ డైరెక్టర్ నర్సిరెడ్డి, ఆర్ఎస్ఆర్ఎస్ రాఘవేంద్రకు ధన్యవాదాలు తెలిపారు.

క్లాక్ టవర్ సెంటర్‌లో ప్లాట్ ఫారం మీదకు దూసుకొచ్చిన లారీ

లారీ బీభత్సం

- మద్యం మత్తులో నడిపిన డ్రైవర్
- క్లాక్ టవర్ సెంటర్‌లో ప్లాట్ ఫారం మీదకు దూసుకొచ్చిన లారీ
- యువకుడు అక్కడికక్కడే మృతి

నీలగిరి, డిసెంబర్ 20 : పట్టణ నడిబొడ్డున శుక్రవారం లారీ భీభత్సం సృష్టించింది. మద్యం మత్తులో ఉన్న లారీ డ్రైవర్ అజాగ్రత్తగా నడుపడంతో రోడ్డు పక్కన ఉన్న ద్విచక్రవాహనంపైకి దూసుకెళ్లింది. బైక్‌పై ఉన్న యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు.. నకిరేకల్ మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన చిట్టిమళ్ల గణేశ్(18) పట్టణంలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలకు రోజూ ఇంటి నుంచి వస్తూ వెళ్తుంటాడు. పట్టణంలోని వీటీ కాలనీలో గణేశ్ అమ్మమ్మ చిలువేరు పద్మ నివాసముంటుంది. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్న భోజనం తరువాత అమ్మమ్మ ఇంటికి వెళ్లి షెటర్ కొనడం కోసం అమెను బైక్‌పై ఎక్కించుకుని క్లాక్‌టవర్ సెంటర్‌లో రోడ్డు పక్కన ఉన్న దుకాణాల వద్దకు వచ్చాడు. బైక్ నిలిపి దిగుతున్న సమయంలో వెనుక నుంచి ఆకస్మాత్తుగా లారీ వచ్చి వీరిని ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు చెరో వైపు కింద పడిపోవడంతో ప్లాట్ ఫారం కింద పడిన గణేశ్ తలపై లారీ టైరు వెళ్లడంతో అక్కడిక్కడే మృతిచెందాడు. పద్మకు స్వల్ప గాయాలయ్యాయి. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్ లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నాడు. మృతుడి తండ్రి రామలింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రావుల నాగరాజు తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నీలగిరి, డిసెంబర్ 20 : పట్టణంలోని ఎన్‌జీఓస్ కాలనీలోని ఇంట్లో చోరీ జరిగినట్లు నల్లగొండ టూటౌన్ ఎస్ఐ నాగారాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలనీకి చెందిన పత్తిపాటి శిరీష గురువారం రాత్రి ఇంటికి తాళం వేసి తల్లిగారింటికి వెళ్లింది. తెల్లవారుజామున ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగుల కొట్టి ఉండడంతో వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉంది. చోరీ జరిగినట్లు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొంత నగదు, నాలుగున్నర తులాల బంగారం చోరికి గురైనట్లు